క్లుప్తంగా

రైతుకు పరిహారం చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొడిపెల్లి సందీప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్‌షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ రూ.2లక్షల విలువైన చెక్కును గురువారం అతడి కుటుంబసభ్యులకు అందించారు. వరిధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ ద్వారా తూర్పార పట్టే క్రమంలో సందీప్ కరెంట్‌షాక్‌కు గురయ్యాడు. అతని ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక నాయకులు విప్ లక్ష్మణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కలెక్టర్, సహకార సంఘం అధికారులతో మాట్లాడి రూ.2లక్షల ఆర్థికసాయం మంజూరు చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, సంఘం చైర్మన్ నోముల వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు గందం మహిపాల్, బద్దం గంగారెడ్డి మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు గందం మల్లయ్య, గందం నారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో ఆర్‌పీఎఫ్ సీఐ దంపతులు

రామగుండం: కార్తీకమాసం వైకుంఠ చతుర్థి పుణ్యదినం సందర్భంగా గురువారం అబాది రామగుండంలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో శివుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్‌పీఎఫ్ సీఐ దంపతులు బుర్ర సురేశ్‌గౌడ్–మానిక దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనను సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని సీఐ హామీ ఇచ్చారు.

కస్తూర్బా పాఠశాల సందర్శన

ధర్మారం: మండలం కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం మహిళా శిశుసంక్షేమశాఖ సభ్యురాలు కటారి రేవతిరావు సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలల దినోత్సవంలో పాల్గొన్నారు. సీడీపీవో కవిత, మండల విద్యాధికారి ఛాయాదేవి పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయం, సాంబశివాలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. సాంబశివాలయంలో ఉసిరిచెట్టు కింద ప్రత్యేక పూజలు చేశారు. సాంబశివ ఆలయ పూజారి రమేశ్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ దంపతులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా లక్షదీపార్చన



గోదావరిఖనిటౌన్: స్థానిక మార్కండేయ కాలనీలోని శ్రీమార్కండేయ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా లక్షదీపార్చన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రాఘవాచార్యులు శివలింగాన్ని పంచామృతాలతో అభిషేకించి నక్షత్ర హారతితో ఆరాధించారు. మహిళలు దీపాలు వెలిగించి శివున్ని ఆరాధించారు. ఉత్సవ కమిటీ సభ్యులు బండారి రాజమల్లు, గడ్డం రవిగౌడ్, కొండి లక్ష్మిపతి, రాజేశ్, రాజిరెడ్డి, మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు షురూ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని జిల్లా గ్రంథాలయంలో గురువారం నుంచి వారోత్సవాలు మొదలయ్యాయి. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఇన్‌చార్జి కార్యదర్శి కరుణకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.

బొగ్గు నాణ్యతతోనే సింగరేణికి భవిష్యత్





గోదావరిఖని: ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం లలిత్‌కుమార్, జీఎం వెంకటయ్య, అధికారులు



రామగిరి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న జీఎం సుధాకర్‌రావు

గోదావరిఖని: నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు బొగ్గు నాణ్యత వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. ముందుగా బొగ్గు నాణ్యత జెండా ఆవిష్కరించి, జీఎం ఆఫీసు ఉద్యోగులందరితో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. బొగ్గు నాణ్యత పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు అరెల్లి పోషం, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీర్ డీవీరావు, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, క్వాలిటీ డీజీఎం సాయిప్రసాద్, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, అధికారులు ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, హన్మంతరావు పాల్గొన్నారు.

నాణ్యమైన బొగ్గు అందించాలి

గోదావరిఖని: బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలని ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య కోరారు. బొగ్గు నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకుని జీఎం కార్యాలయంలో గురువారం నాణ్యతా వారోత్సవాలను ప్రారంభించారు. జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. యూనియన్ నాయకులు జీగురు రవీందర్, ఎస్.మధుసూదన్, ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, రక్షణ అధికారి సంతోష్‌కుమార్, క్వాలిటీ డీజీఎం సుభాష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి: 'వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడమే మన కర్తవ్యంగా భావించాలి' అని ఆర్జీ–3, ఏపీఏ జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. ఈ నెల 14 నుంచి 20వ వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న బొగ్గు నాణ్యత వారోత్సవాలలో భాగంగా ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సింగరేణి నాణ్యత పథకాన్ని, ఉద్యోగుల అవగాహన కోసం పోస్టర్ ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర్రావు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, అధికారులు బి.సత్యనారాయణ, డి.జనార్దన్‌రెడ్డి, రాజేంద్రకుమార్, బి.వి.సత్యనారాయణ, గుర్రం శ్రీహరి, కె.ఐలయ్య, షబ్బీరుద్దీన్ పాల్గొన్నారు.

హామీలన్నీ తుంగలో తొక్కారు

మంథని: రాష్ట్రంలో ఆరు గ్యారంటీలతో పాటు అనేక పథకాలు అమలు చేస్తున్నామని ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, హామీలన్నీ తుంగలో తొక్కారని, ఇక్కడి మాదిరిగానే మహారాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును ఎండగడుతూ ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు చేపట్టనున్న కాంగ్రెస్ ప్రజా వంచన నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్థానిక గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నిరసన కార్యక్రమాలు ప్రారంభించారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పాలకులు 11నెలలు అవుతున్నా ఆరు గ్యారంటీల్లో కేవలం ఒక్క ఉచిత ప్రయాణం మినహా ఏవీ అమలు చేయడం లేదని విమర్శించారు. డిసెంబర్ 9 వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమం ప్రారంభిస్తున్న పుట్ట మధు

'పుడా' ఏర్పాటుకు సహకరించండి

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లి హోదాకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు వీలుగా పెద్దపల్లిలోనే పెద్దపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా) ఏర్పాటుకు ప్రభుత్వంతో చర్చించి పెద్దపల్లిలోనే కార్యాలయంలోనే ఏర్పాటయ్యేలా జీవో జారీ చేయించాలని కోరారు. అందుకోసం పెద్దపల్లి ప్రాంత పుడా సాధన సమితి నేతలను సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లేలా చూడాలని కోరుతూ బి.రమేశ్‌గౌడ్, బొంకూరి సురేందర్‌సన్నీ ఎంపీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. తనవంతుగా సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. నాయకులు సురేందర్, రాజగోపాల్, శ్రీనివాస్, జాహేద్‌హుస్సేన్, రామ్మూర్తి, రవి, రాజేందర్, అంజయ్య, సతీశ్ ఉన్నారు.

మధుమేహ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

కోల్‌సిటీ: రామగుండంను మధుమేహ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అందరూ కృషి చేయాలని మేయర్ బంగి అనిల్‌కుమార్, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్‌ను నగర మేయర్, ఏసీపీ ప్రారంభించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లిఖార్జున్, ప్రతినిధులు బంక రామస్వామి, చంద్రమౌళి, రాజేందర్, వీరేశం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం శాఖ అధ్యక్షుడు క్యాస శ్రీనివాస్ పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన ర్యాలీ

ధర్మారం: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు సూచన మేరకు టీషర్టులు, కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. క్లబ్ రీజీయన్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, రీజియన్ కార్యదర్శి మునీందర్, కార్యదర్శి ముజాహిద్, కుంట రాజు, మహిళా శిశుసంక్షేమ శాఖ సభ్యురాలు కటారి రేవతిరావు, ఐసీడీఎస్ సీడీపీవో కవిత, హెచ్‌ఎం మల్లారెడ్డి, క్లబ్ కోశాధికారి రమేశ్, వైస్ ప్రెసిడెంట్లు మల్లేశం, శ్రీనివాస్, సభ్యులు మోహన్ దయానంద్ పాల్గొన్నారు.



2కే రన్ ప్రారంభిస్తున్న మేయర్, ఏసీపీ

సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం

గోదావరిఖని: బీఆర్‌ఎస్ కన్నా కాంగ్రెస్ హయాంలోనే సింగరేణిలో రాజకీయ జోక్యం అధికమైందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య విమర్శించారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా వినియోగిస్తూ ప్రచారం చేస్తోందని ఆరోపించారు. సింగరేణికి బకాయి పడిన రూ.33వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సివిల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పలువురు యూనియన్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ముస్కె సమ్మయ్య, బాజీసైదా, నర్సింగరావు, ఆకునూరి శంకరయ్య, అటికేటి రాజు, వొన్నాల లక్ష్మీనారాయణ, జెరిపోతుల దేవయ్య, శ్రీనివాస్, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో బాలల దినోత్సవం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి ఈశ్వరకృప వృద్ధాశ్రమంలో గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకొని గోదావరిఖని వాసవ్య విద్యాలయం విద్యార్థులు ఆశ్రమ వృద్ధులతో బాలల దినోత్సవం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ రమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రోడ్లను కుదించడం సరికాదు

మంథని: మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో సరైన పర్యవేక్షణ లేక అవకతవకలు జరుగుతున్నాయని కాశేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్‌శర్మ ఆరోపించారు. మంత్రి, కలెక్టర్ దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూడాలని ఒక ప్రకటనలో కోరారు.



ఫెర్టిలైజర్‌సిటీ: జిల్లా పరిషత్ పాఠశాలలో..



కమాన్‌పూర్: వేడుకలు ప్రారంభిస్తున్న డీఈవో

ఘనంగా బాలల దినోత్సవం

పెద్దపల్లిరూరల్/యైటింక్లయిన్‌కాలనీ/ఎలిగేడు/సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/రామగిరి/కాల్వశ్రీరాంపూర్/పాలకుర్తి/ఫెర్టిలైజర్‌సిటీ/ముత్తారం/కమాన్‌పూర్: జిల్లావ్యాప్తంగా గురువారం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

• సిమ్స్‌లో మొదటిసారి ఎథిక్స్ కమిటీ సుమావేశం

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కాలేజీలో గురువారం తొలిసారి ఎథిక్స్ కమిటీ సమావేశం జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలపై కమిటీ ప్రతినిధులు చర్చించారు. వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, ప్రొఫెసర్లు అరుణ, అశోక్, ఓబులేశ్, రాజు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి పాల్గొన్నారు.

• కలెక్టరేట్ ఎదుట నిరసన

పెద్దపల్లిరూరల్: వికారాబాద్ కలెక్టర్, ఇతర అధికార సిబ్బందిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ ఎంప్లాయీస్ జెఏసీ చైర్మన్, జిల్లా టీఎన్‌జీవోల సంఘం అధ్యక్షుడు బొంకూరి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.

• జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

గోదావరిఖని: జవహర్‌లాల్‌నెహ్రూ జయంతిని గురువారం స్థానిక జవహర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస్, ఎం.ఉదయ్‌రాజ్, ఎండీ ముస్తఫా, ప్రకాశ్, కొమ్ము వేణు, దొంతు శ్రీనివాస్, బొమ్మక రాజేశ్, గట్ల రమేశ్ పాల్గొన్నారు.

• సీపీఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలో జరగనున్న సీపీఎం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు కాదాసి మల్లేశ్ పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్ అన్నపూర్ణకాలనీలో విరాళాల సేకరణ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు.

• వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని శానగొండ, పొత్కపల్లి గ్రామాల్లో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు.

• స్కూల్‌బ్యాగుల పంపిణీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ అధ్యక్షతన విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్ అందజేశారు. చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

• సీఐ తీరుపై ఏసీపీకి ఫిర్యాదు

గోదావరిఖని: కేసు నమోదైందని పిలిచి వన్‌టౌన్ సీఐ తమతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ గురువారం బీఆర్‌ఎస్ మహిళా కార్పొరేటర్ గాదం విజయ గోదావరిఖని ఏసీపీ రమేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 6న మున్సిపల్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ ఘటనలో కేసు నమోదైందని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని కానిస్టేబుల్ చెప్పడంతో తాము పోలీస్‌స్టేషన్‌కు వెళ్లామన్నారు. సీఐ తమ చాంబర్‌లోకి పిలిచి దురుసుగా మాట్లాడారన్నారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్య తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

• డీఆర్‌యూసీసీ సభ్యుడిగా ఎన్‌డీ తివారీ

పెద్దపల్లిరూరల్: పట్టణానికి చెందిన నారాయణ్‌దాస్ తివారీని డీఆర్‌యూసీసీ సభ్యుడిగా నియమిస్తూ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవిలో 2026 వరకు కొనసాగుతారని పేర్కొన్నారు.

• నేడు దేవునిపల్లి లక్ష్మీనర్సింహుడి కల్యాణం

పెద్దపల్లిరూరల్: పెద్దపలి మండలంలోని దేవునిపల్లిలో వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి కల్యాణోత్సవం శుక్రవారం నిర్వహించనున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుంచి మొదలయ్యాయి. గురువారం మూలస్వామి వారికి పంచామృత నవకలశాభిషేకం, నూతనవస్త్రాలంకరణ, పెళ్లికొడుకు, పెళ్లికూతురును చేయుట తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకరయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య తెలిపారు. ఈనెల 20న స్వామివారి రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

• జాబ్‌మేళాకు స్పందన

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన లభించింది. నిరుద్యోగ అభ్యర్థులు అధిక సంఖ్యలో హాజరై ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆదిత్య మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన కోఆపరేటివ్ బ్యాంక్‌లో ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్, బ్రాంచి మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరిగాయి. అర్హత సాధించిన అభ్యర్థులు గోదావరిఖని, మంథని బ్రాంచ్‌లలో ఉద్యోగాలు పొందుతారని బ్యాంక్ అసిస్టెంట్ జీఎం రాజేశ్ తెలిపారు.

• ఘనంగా సహకార వారోత్సవాలు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని సహకార సంఘాల్లో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నకల్వల, సుద్దాల, కనుకుల, గర్రెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో అధ్యక్షులు మోహన్‌రావు, మహిపాల్‌రెడ్డి, కోట వీణ, సందీప్‌రావు సహకార జెండా ఆవిష్కరించారు.

సుల్తానాబాద్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సుల్తానాబాద్ సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని సహకారం సంఘంలో సంఘం చైర్మన్ కొంజెర్ల వెంకటయ్య జెండా ఆవిష్కరించారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్, కూనారం సింగిల్‌విండో కార్యాలయాల్లో సహకార సంఘం దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో చైర్మన్లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం జాతాయ జెండా ఆవిష్కరించారు.



రామగుండం: పట్టణంలో దశాబ్దాల క్రితం నిర్మించిన డ్రైనేజీ పలుచోట్ల పూర్తిగా శిథిలావస్థకు చేరి ఇరువైపులా బండరాళ్లు కూలిపోయాయి. ఇప్పటికే పలుమార్లు ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని పేర్కొన్న పాలకులు ప్రస్తుతం భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి పూనుకున్నామని టెండర్లు ఆహ్వానిస్తామని పేర్కొంటున్నారు. డ్రైనేజీ నిర్మాణం త్వరగా చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అగ్రగామిగా నిలవాలి



మాట్లాడుతున్న జీఎం మనోహర్, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: వార్షిక బొగ్గుఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఆర్జీ–1 ఏరియా అగ్రగామిగా నిలవాలని కార్పొరేట్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ జీఎం ఎ.మనోహర్ అన్నారు. ఏరియా టార్గెట్‌పై అన్ని విభాగాల అధికారులతో జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో గురువారం టార్గెట్ కమిటీ సమావేశం నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించాల్సిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా ఓబీ(మట్టి) వెలికితీత అంశాలపై చర్చించారు. ఉత్పత్తి లక్ష్యాల కేటాయింపు కోసం నాలుగు నెలల ముందు నుంచే కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఓసీపీల జీఎం సూర్యనారాయణరాజు, పీఅండ్‌పీ జీఎం సాయిబాబా, ఐఈడీ ఏజీఎం వెంకయ్య, అధికారులు డీవీరావు, ఆంజనేయులు, చిలుక శ్రీనివాస్, రమేశ్, చంద్రశేఖర్, గోపాల్‌సింగ్ పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

గోదావరిఖని: సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ అన్నారు. గోదావరిఖనిలో బుధవారం రాత్రి జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సమస్య వివరించి పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు. నాయకులు ధర్మపురి, సదానందం పాల్గొన్నారు.

ఆర్జీ–2 జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని: ఆర్జీ–2 జీఎంగా బాధ్యతలు స్వీకరించిన బండి వెంకటయ్యను గురువారం ఏఐటీయూసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జీఎంను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఎల్.ప్రకాశ్, రాజరత్నం, జీగురు రవీందర్, శ్యాంసన్, అన్నారావు, సాంబశివరావు ఉన్నారు.

కార్మికులందరికీ లాభాల వాటా అందించాలి



మాట్లాడుతున్న ఆకుల వెంకన్న

రామగిరి: సింగరేణి సంస్థ కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన లాభాల వాటా ప్రతీ కాంట్రాక్టు కార్మికుడికి అందజేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం సెంటినరీకాలనీలో కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన లాభాల వాటా ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో సుమారు 30మంది కార్మికులకు అందలేదన్నారు. నర్సరీ కార్మికులకు సంబంధించి లాభాల వాటా రాని కార్మికుల సమాచారాన్ని జీఎంకు విన్నవించినట్లు తెలిపారు. రాజమల్లు, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, తిరుపతి, సమ్మయ్య, రాజమ్మ, రాజేశ్వరి, లక్ష్మి, శారద, అరుణ, లింగయ్య పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక సత్యసాయి సేవా మందిరంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆర్జీ–2 ఏరియా జీఎం వెంకటయ్య మంగళవారం ప్రారంభించారు. రోగులకు బీపీ, కంటి పరీక్షలు చేశారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి రేకుర్తి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సత్యసాయి సేవాసమితి కోఆర్డినేటర్ రమేశ్, వెంకటస్వామి, హనుమంతరావు, అనంతుల రాజు, రామకృష్ణారెడ్డి, లింగమూర్తి పాల్గొన్నారు.

గ్రామాల్లో అర్హులందరికీ జాబ్‌కార్డులు

సుల్తానాబాద్: గ్రామాల్లో అర్హులందరికీ ఉపాధిహామీ జాబ్ కార్డులు అందిస్తామని ఈజీఎస్ జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ అధికారి పడాల కొమురయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ పథకం 15వ విడత, గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు జరిగిన పనులపై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలవ్యాప్తంగా రూ.6310 రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. అసిస్టెంట్ పీడీ సత్యనారాయణ, జిల్లా అధికారి శరత్‌కుమార్, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ గణేశ్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, సోషల్ ఆడిటర్ వేణు, ఎస్‌ఆర్‌పీ తిరుపతి, జేసీవో హరికృష్ణ, ఏపీఎం మల్లేశ్వరి, జేఈ రాజ్‌కుమార్ ఉన్నారు.

జీఎం కమిటీ సభ్యుడికి సన్మానం

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో విధులు నిర్వహించే ఎల్లంకి రామారావు ఐఎన్‌టీయూసీ యూనియన్ తరపున జీఎం కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తోటి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పన్నూర్‌లో ఆయనను సన్మానించారు.